క్లుప్తంగా

జగనన్నకు అండగా నిలవాలి



సమన్వయకర్త హనిమిరెడ్డిని దీవిస్తున్న పాస్టర్లు

అద్దంకి రూరల్: రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి అండగా ఉండి మళ్లీ సీఎంను చేసుకోవాలని అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పాస్టర్‌లతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని చర్చిల అభివృద్ధికి సహకరిస్తానన్నారు. అనంతరం పాస్టర్‌లు ప్రత్యేక ప్రార్థనలు చేసి హనిమిరెడ్డిని దీవించారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి పాస్టర్‌లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



చెక్కును కమిటీ పెద్దలకు అందజేస్తున్న సమన్వయకర్త హనిమిరెడ్డి

సంతమాగులూరు (అద్దంకి): సంతమాగులూరు మండలంలోని కొప్పరం గ్రామంలో నిర్మిస్తున్న అంకమ్మ తల్లి దేవాలయానికి అద్దంకి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి రూ.5 లక్షలు విరాళంగా అందించారు. గురువారం ఆయన గ్రామంలో నిర్మాణంలో ఉన్న అంకమ్మ తల్లి ఆలయ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా తన వంతుగా దేవాలయ నిర్మాణం కోసం విరాళం అందించినట్లు పెద్దలకు చెప్పారు. కార్యక్రమంలో ఆయన వెంట జెడ్పీటీసీ అడవి శ్రీనివాసరావు, పార్టీ మండల కన్వీనర్ చింతా రామారావు, ఎంపీటీసీ ఓరుగంటి కోటిరెడ్డి, కారసాని కోటిరెడ్డి, మాజీ సర్పంచ్ గుంజి లక్ష్మయ్య, వల్లెపు నాగరాజు, గుంజి కోటేశ్వరరావు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

నష్టపరిహారం పెంచాలని వినతి



ఆర్డీఓకు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

పర్చూరు (చినగంజాం): పిడుగురాళ్ల నుంచి ఓడరేవు వరకు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా తమ పొలాలు పోతున్నాయని వాటికి నష్టపరిహారం ఇవ్వాలని బాపట్ల ఆర్డీవో గంధం రవీందర్‌ని రైతులు విజ్ఞప్తి చేశారు. స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రభుత్వం రూ.6 లక్షలు చొప్పున మాత్రమే పరిహారం చెల్లించిందన్నారు. గురువారం పర్చూరు విచ్చేసిన ఆర్డీవో రవీందర్‌ని తిమ్మరాజుపాలెం గ్రామానికి చెందిన రైతులు కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏపీ పొగాకు ఉత్పత్తిదారుల సహకార సంఘం మాజీ డైరెక్టర్ కుక్కపల్లి బుచ్చిబాబు రైతులు పాల్గొన్నారు.

పల్లెపాలెంలో మత్స్య సాగుబడి కార్యక్రమం



మత్స్యకారులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

చినగంజాం: మండలంలోని పల్లెపాలెం పంచాయతీలోని తూర్పుపల్లిపాలెం రామాలయం వద్ద గురువారం వైఎస్సార్ మత్స్య సాగుబడి ఎనిమిదో విడత కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మత్స్యకారులకు ప్రధానమంత్రి మత్స్యసంపద యోజనలో భాగంగా బోట్లు, ఇంజన్‌లు, వలలు 60 శాతం సబ్సిడీతో ఉన్నాయని, సముద్రంలో వేట చేసుకునే ప్రతి ఒక్క బోటు యజమాని వారి బోట్లలో సముద్ర రక్షణ పరికరాలైన లైఫ్ జాకెట్‌లు, జీపీఎస్ హ్యాండ్‌సెట్‌లు కలిగి ఉండాలని చెప్పారు. గ్రామ మత్స్యకార సహాయకులు ఎస్ పుల్లారావు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాగర్ మిత్రులు జీ లావణ్య, పీ తేజస్విని, గ్రామ పెద్దలు, మత్స్యకారులు, బోటు యజమానులు పాల్గొన్నారు.

శింగరకొండ దర్శిని

అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, పుష్యమాసం, స్వాతి నక్షత్రం, అష్టమి తిథి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర గురువారం తెలిపారు. ఉదయం బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

మాట తప్పని సీఎం మన జగనన్న



ఆసరా చెక్కు పంపిణీ చేస్తున్న సమన్వయకర్త హనిమిరెడ్డి



హనిమిరెడ్డికి స్వాగతం పలుకుతున్న వీఓఏలు

- ఆసరా సంబరాల్లో పాల్గొన్న సమన్వయకర్త చిన హనిమిరెడ్డి
- 1097 గ్రూపులకు రూ.8.16 కోట్ల చెక్కు పంపిణీ

బల్లికురవ: రాష్ట్రంలోని మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో ఇచ్చిన మాటకు కట్టుబడి నాలుగు విడతల్లో రూ.26 వేల కోట్ల డ్వాక్రా రుణాలను మాఫీతో మాట తప్పని సీఎంగా జగనన్న చరిత్ర సృష్టించారని అద్దంకి వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. గురువారం బల్లికురవలో ఆసరా సంబరాల్లో భాగంగా 1097 స్వయం సహాయక సంఘాల్లోని 10,824 మంది సభ్యులకు నాలుగో విడత రూ. 8.16 కోట్ల చెక్కు అందజేశారు. మండలానికి నాలుగు విడతల్లో రూ.33 కోట్లు జిల్లాలో రూ. 953 కోట్లు లబ్ధి చేకూరినట్లు హనిమిరెడ్డి వివరించారు. దేశ చరిత్రల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేసంది ఆనాడు వైఎస్సార్, నేడు జగనన్న మాత్రమేనన్నారు. నవరత్నాలు, వివిధ రకాల 32 పథకాలతో పాదయాత్రలో మహిళల కష్టాలను తెలుసుకుని సంక్షేమ పథకాలను అమలు చేశారని చెప్పారు. డ్వాక్రా సంఘాల్లో ప్రతి ఒక్కరికీ రూ.2.5 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు మాఫీతో లబ్ధి చేకూరడం వల్ల వారు ఆర్థికంగా స్థిరపడ్డారని చెప్పారు. చంద్రబాబు బూటకు హామీలతో గద్దెనెక్కాలని చూస్తున్నాడన్నారు. ఆయనే ఎక్కితే ఈ పథకాలు రద్దు చేస్తారని చెప్పారు. చంద్రబాబు మోసకారి అని విమర్శించారు. జగనన్న నామినేటెడ్ పోస్టుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలందరికీ రిజర్వేషన్ కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, కే ఆదెమ్మ, బల్లికురవ, వల్లాపల్లి, కే రాజుపాలెం, సొసైటీ అధ్యక్షులు గుర్రం రంగరావు, మంచాల శ్రీనివాసరెడ్డి, ఒంగోలు సుబ్బారావు, ఎంపీటీసీ టీ రాహేలు, ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, తహసీల్దార్ కే రవిబాబు, వైఎస్సార్ కేపీ ఏపీఎం బీ సురేంద్రబాబు, మండల సమాఖ్య అధ్యక్షురాలు కే రమాదేవి, జేసీఎస్ అధ్యక్షుడు టీ నరేశ్, మాజీ జెడ్పీటీసీ జే మాతయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, స్థానిక నేతలు చింతల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పలువురు అధికారుల బదిలీ

చీరాల టౌన్: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చీరాల నుంచి పలువురు అధికారులు ఇతర జిల్లాలకు బదిలీ అయ్యారు. చీరాల ఆర్డీవో పి.సరోజిని నరసరావుపేట ఆర్డీవోగా, చీరాల తహశీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు పల్నాడు జిల్లాకు, చీరాల ఎంపీడీవో కె.నేతాజీ బాపట్ల జిల్లా కర్లపాలెం ఎంపీడీవో చీరాల నుంచి రిలీవ్ అయ్యారు. ఈపురుపాలెం ఎస్సై పీ జనార్దన్ కర్లపాలెం ఎస్సైగా బదిలీ కావడంతో ఆయన స్థానంలో వీఆర్‌లో ఉన్న ఎం.వి.శివకుమార్‌ను నియమించారు. చీరాల ఒన్‌టౌన్ ఎస్సై అహ్మద్‌జానాను మరో స్టేషన్‌కు బదిలీ చేయడంతో ఆయన స్థానంలో వి.వేమనను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ నియమించారు. చీరాల తహశీల్దార్ విధుల నుంచి రిలీవ్ అయ్యి డిప్యూటీ తహశీల్దార్ పి.సురేష్‌బాబుకు బాధ్యతలు అప్పగించారు. ఎంపీడీవో నేతాజీ విధుల నుంచి రిలీవ్ అయ్యారు. చీరాల ఆర్డీవోగా సూర్యనారాయణరెడ్డిని కేటాయించారు.

కారంచేడు తహశీల్దారు బదిలీ..

కారంచేడు: తహశీల్దారు ఎస్ వెంకటరత్నంను నెల్లూరు జిల్లాకు బదిలీ చేశారు. ఈ మేరకు ఆయనకు ఉత్తర్వులు అందాయి. ఎన్నికల నియమావళిలో భాగంగా నిర్వహించిన సాధారణ బదిలీల్లో ఆయనను నెల్లూరు జిల్లాకు బదిలీ చేశారు. అలాగే కారంచేడు ఎస్సై జీ శ్రీనివాసరావును బాపట్ల డీఎస్‌బీకి బదిలీ చేశారు.

నెల్లూరుకు యద్దనపూడి తహశీల్దారు..

యద్దనపూడి: యద్దనపూడి మండల తహశీల్దారు కాకి రవికుమార్ నెల్లూరు జిల్లాకు బదిలీ అయ్యారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా సాధారణ బదిలీల్లో భాగంగా నెల్లూరు జిల్లాకు బదిలీపై వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం రిలీవ్ అయ్యారు. ఈ మేరకు డిప్యూటీ తహశీల్దారు విష్ణు ఇన్‌చార్జ్ తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టారు.

గుర్తింపు కార్డు ఉంటేనే ఓటు వేయాలి



ఎన్నికల ప్రక్రియపై శిక్షణ ఇస్తున్న బాపట్ల ఆర్డీవో రవీందర్

పర్చూరు (చినగంజాం): ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునే వారి వద్ద గుర్తింపు కార్డులు తప్పనిసరిగా ఉండాలని బాపట్ల ఆర్డీవో గంధం రవీందర్ అన్నారు. గుర్తింపు కార్డులు లేకుండా ఓటు వేయడానికి వచ్చే వారికి లోనికి అనుమతించవద్దన్నారు. గురువారం స్థానిక రోటరీ భవన్‌లో ఎన్నికల ప్రక్రియపై నియోజకవర్గ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్డీవో మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ మొదలుపెట్టే ముందు అందరి సమక్షంలో మాక్ పోలింగ్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఎన్నిక మధ్యలో ఈవీఎంలు మొరాయిస్తే ఉన్నత అధికారుల అనుమతితో మరో ఈవీఎంను ఉపయోగించవచ్చని తెలిపారు. పోలింగ్ సరళిని పరిశీలించేందుకు అధికారులు, అభ్యర్థులు ఎవరు వచ్చినా వారి వివరాలు విజిట్ పుస్తకంలో నమోదు చేయాలన్నారు. ఓటు వేసేందుకు వచ్చిన వ్యక్తి సంతకం 17-ఏ అటెండెన్స్ రిజిస్టర్‌లో తప్పనిసరిగా ఉండాలన్నారు. పోలింగ్ స్టేషన్ వద్దకు వచ్చే ముందు పోలింగ్ సామగ్రిని పరిశీలించి తగిన సిబ్బంది ఉన్నారా లేదా సరిచూసుకోవాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని సిబ్బంది కోరారు. కార్యక్రమంలో పలువురు తహశీల్దార్‌లు, ఎంపీడీఓలు, సీఐలు, ఎస్ఐలు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల బాధ్యతల స్వీకరణ



హనిమిరెడ్డిని కలిసిన అద్దంకి ఎంపీడీవో సత్యనారాయణ



హనిమిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సంతమాగులూరు ఎంపీడీవో కాశయ్య



మార్టూరు సీఐగా రాజశేఖర్‌రెడ్డి



పంగులూరు ఎంపీడీవోగా మాథ్యుబాబు



కారంచేడు ఎంపీడీవోగా బాధ్యతలు తీసుకున్న బాబూరావును అభినందిస్తున్న సిబ్బంది



చినగంజాం మండల పరిషత్ సిబ్బందితో సమావేశం అయిన ఎంపీడీవో వరప్రసాద్



బల్లికురవ ఎంపీడీవోకు బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియచేస్తున్న సిబ్బంది

కారంచేడు: ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడంలో బాపట్ల జిల్లాలోనే కారంచేడు మండలంను మొదటి స్థానంలో ఉంచేందుకు శక్తి వంచన లేకుండా పనిచేస్తానని ఎంపీడీవో బీ బాబూరావు అన్నారు. ఎన్నికల నియమావళిలో భాగంగా జరిగిన సాధారణ బదిలీల్లో గుంటూరు చేబ్రోడు ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న బీ బాబూరావును కారంచేడు మండలానికి బదిలీ చేశారు. గురువారం ఆయన స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో కార్యాలయ సూపరింటెండెంట్, ఇన్‌చార్జ్ ఎంపీడీవో పీ లక్ష్మీనారాయణ నుంచి బాధ్యతలు తీసుకున్నారు. ఆయనను ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు పుష్పగుచ్ఛం అదించి అభినందించారు. ఈసందర్భంగా ఆయనకు ఈఓపీఆర్డీ ఆర్ రమేష్‌బాబు, కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు కలసి అభినందనలు తెలిపారు.

మార్టూరు సీఐగా రాజశేఖర్‌రెడ్డి..

మార్టూరు: మార్టూరు సర్కిల్ కార్యాలయం నూతన సీఐగా ఎస్వీ రాజశేఖర్ రెడ్డి గురువారం రాత్రి స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు వీఆర్ నుంచి బదిలీపై వచ్చిన రాజశేఖర్‌రెడ్డి సీఐగా బాధ్యతలు స్వీకరించడంతో సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి పరిచయం చేసుకున్నారు.

చినగంజాం ఎంపీడీవోగా వరప్రసాద్..

చినగంజాం: చినగంజాం నూతన ఎంపీడీవోగా యూబీ వరప్రసాద్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీడీఓగా పనిచేస్తున్న కే స్వరూపరాణి గుంటూరు జిల్లాకు బదిలీ కాగా ఖాళీ అయిన ఆమె స్థానంలో వరప్రసాద్ చేరారు. వరప్రసాద్ మాచవరం ఎంపీడీఓగా పనిచేసిన ఆయన బదిలీపై వచ్చారు.

పంగులూరు ఎంపీడీవోగా మాథ్యుబాబు..

జే.పంగులూరు: పంగులూరు ఎంపీడీఓగా కొల్లిపర మాథ్యుబాబు గురువారం భాధ్యతలు తీసుకున్నారు. ప్రస్తుతం ఎంపీడీఓగా పనిచేస్తున్న రామాంజినేయులు నెల్లూరు జిల్లా రొంపిచర్ల మండలం ఎంపీడీఓగా బదిలీ అయ్యారు. మ్యాథ్యుబాబు గతంలో గుంటూరు జిల్లా రొంపిచర్ల మండల ఎంపీడీవోగా పనిచేశారు.

బల్లికురవ ఎంపీడీవోగా హనుమారెడ్డి..

బల్లికురవ: బల్లికురవ ఎంపీడీవోగా వై హనుమారెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. పల్నాడు జిల్లా నాదెండ్లలో పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చి విధుల్లో చేరారు. ఇక్కడ పనిచేస్తున్న ప్రకాశం జిల్లా కొండపి మండలం ఏవోగా పనిచేస్తున్న ఎల్ బ్రహ్మయ్య ఇక్కడకు వచ్చి ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహించారు. ఈవోఆర్డీ దాసరి సుమతి కార్యాలయ సిబ్బంది సెక్రటరీలు హనుమారెడ్డికి బొకే అందజేసి శుభాకాంక్షలు అందజేశారు.

అద్దంకి ఎంపీడీవోగా సత్యనారాయణ..

అద్దంకి రూరల్: అద్దంకి మండల ఎంపీడీవోగా జీవీ సత్యనారాయణ బాధ్యతలు చేపట్టారు. సత్తెనపల్లి నుంచి బదిలీపై ఇక్కడకు వచారు. ఇక్కడ పనిచేసిన దేవసేనకుమారి గుంటూరు జిల్లాకు బదిలీ అయ్యారు. సంతమాగులూరు ఎంపీడీవోగా జీ. కాశయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. సంతమాగూరు మండలాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

అద్దంకి, సంతమాగులూరు మండలాల ఎంపీడీవోలుగా బాధ్యతలు చేపట్టిన జీవీ సత్యనారయణ, జీ కాశయ్యలు గురువారం రాత్రి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ గుజ్జుల జగన్మోహన్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోగులమూడి నగేష్, మాజీ సర్పంచ్ ఉప్పుటూరి సాంబిరెడ్డి, స్థానిక నాయకులు అవిశెన ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

30 మంది ఉద్యోగాలకు ఎంపిక



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

వేటపాలెం: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో 30 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు గురువారం తెలిపారు. ఇంటర్వ్యూలకు 331 మంది హాజరయ్యారని తెలిపారు. అందులో రెండో రౌండ్‌కు 166 మంది అర్హత సాధించగా 88 మంది టెక్నికల్ రౌండ్‌కు అర్హత సాధించారని తెలిపారు. టెక్నికల్ రౌండ్‌లో 36 హెచ్‌ఆర్ రౌండులో అర్హత సాధిచినట్లు చెప్పారు. చివరిగా నిర్వహించిన ఇంటర్వ్యూల్లో 30 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎం వేణుగోపాలరావు తెలిపారు. ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి రూ. 3.62 లక్షలు వేతనం ఇతర సౌకర్యాలు లభిస్తాయని ప్రాంగణ ఎంపిక అధికారి ఎస్ పూర్ణచంద్రరావు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను వివిధ విభాగాధిపతులు అభినందించారు.

వైఎస్సార్ సీపీ నాయకుడి మృతి తీరని లోటు





బుడే మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సమన్వయకర్త ఆమంచి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ రామనాథంబాబు



ఎస్ఎంబీ బుడే (ఫైల్)

మార్టూరు: మార్టూరు పరిసర ప్రాంతాల్లో ఎస్ఎంబీ బుడే గాను, కూరగాయల మార్కెట్ బుడేగాను ప్రసిద్ధుడైన వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకుడు షేక్ మహమ్మద్ బుడే (59) గురువారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ గుంటూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో గురువారం మార్టూరు తరలించగా ఆయన నివాసంలో మృతి చెందినట్లు కుమారుడు రషీద్ తెలిపారు. ఎస్ఎంబీ బుడే జిల్లా పరిషత్ మాజీ కో-ఆప్షన్ సభ్యుడిగా, మార్టూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్‌గా, మార్టూరులోని విఘ్నేశ్వర కూరగాయల మార్కెట్ అధ్యక్షుడిగా సుదీర్ఘ కాలం సేవలు అందించారు. ముస్లిమైనా ఎస్ఎంబీ బుడే శివభక్తుడు కావడం విశేషం. స్థానిక దుర్గామల్లేశ్వరీ దేవస్థానంలో గత 12 ఏళ్లుగా కార్తీక మాసం సందర్భంగా 200 కిలోల అఖండ కర్పూర హారతి కార్యక్రమం ఆయన ఆధ్వర్యంలోనే నిర్వహించడం మరో విశేషం. సేవా కార్యక్రమాలకు మార్టూరు కూరగాయల మార్కెట్ అభివృద్ధికి బుడే ఎల్లప్పుడూ ముందుండేవారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానంద రెడ్డి సహకారంతో ప్రస్తుతం మార్కెట్‌లో రైతుల కోసం రూ.40 లక్షలతో ఏర్పాటు చేస్తున్న ఫ్లడ్ లైట్ల ఏర్పాటు హమాలీలకు యూనిఫారమ్‌తో పాటు కమీషన్ వ్యాపారులకు లైసెన్స్‌లు మంజూరు చేయడంలో బుడేది కీలక పాత్ర. బుడే మృతి స్థానికులను, పార్టీ కార్యకర్తలను విషాదంలో ముంచి వేసింది. బుడేకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. బుడే మృతదేహానికి పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణ మోహన్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రావి రామనాథంబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పరిసర గ్రామాల వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని సాయంత్రం ఆయన భౌతిక కాయానికి అంత్యక్రియలు నిర్వహించారు.

వెంకటేష్‌ను కలిసిన నూతన ఎంపీడీవో



వెంకటేష్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న నూతన ఎంపీడీవో శోభారాణి

చీరాల టౌన్: చీరాల ఎంపీడీవోగా నూతనంగా వచ్చిన ఎం శోభారాణి గురువారం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త కరణం వెంకటేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈమె గుంటూరు జిల్లా దాచేపల్లి మండల ఎంపీడీవో పనిచేసింది. రాబోయే ఎన్నికల్లో బదలీలల్లో భాగంగా ఈమె చీరాలకు వచ్చారు. ఈసందర్భంగా ఆమె వెంకటేష్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు.

క్రీడాకారులకు అభినందనలు



విజేతలుగా నిలిచిన విద్యార్థినులతో యాజమాన్యం

చీరాల అర్బన్: ఆచార్య నాగార్జున యూనివర్శిటీ స్థాయి క్రాస్ కంట్రీ క్రీడలో చీరాల వైఏ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ విద్యార్థినులు సత్తా చాటారు. ఈసందర్భంగా గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపాల్ సీహెచ్ రమణమ్మ మాట్లాడుతూ యూనివర్శిటీ స్థాయి క్రాస్ కంట్రీ క్రాస్ కంట్రీ పరుగు పందెంలో తమ విద్యార్థినులు వరుసగా మూడోసారి గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించారన్నారు. గత మూడేళ్లుగా యూనివర్శిటీ క్రీడల్లో తమ కళాశాల ప్రథమ స్థానంలో నిలవడం చాలా గర్వంగా ఉందన్నారు. అలానే ఆడుదాం ఆంధ్రా పోటీల్లో కళాశాల విద్యార్థునులు కబడ్డీలో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. కార్యక్రమంలో కళాశాల పీడీ నీలా కుమారి, వేణు పాల్గొన్నారు.

శ్రీగిరిలో రేపు కూచిపూడి నృత్య ప్రదర్శన

ఒంగోలు మెట్రో: ఆలూరు సీతారామమ్మ ఆరాధనోత్సవం సందర్భంగా మంగళంపల్లి అలేఖ్య ప్రభ ఆలూరు శ్రీనిధిలచే కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమాన్ని ఈ నెల 3వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి ఒంగోలు కొండమీద శ్రీగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి, అర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు, కార్యనిర్వహణ ధర్మకర్త సీవీ రామకృష్ణారావు వెల్లడించారు.

20 కుటుంబాలు వైఎస్సార్ సీపీలోకి చేరిక

- సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి



కండువాలు కప్పి పార్టీలోని ఆహ్వానిస్తున్న సమన్వయకర్త హనిమిరెడ్డి

అద్దంకి రూరల్: రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలోనూ, అద్దంకిలోనూ వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయమని అద్దంకి వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. గురువారం రాత్రి అద్దంకి లోని 18 వవార్డులో వైఎస్సార్‌సీపీ కుటుంబసభ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన హనిమిరెడ్డి మాట్లాడుతూ పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్కరు సైనికులుగా పని చేయాలన్నారు. పార్టీకి పనిచేసిన ప్రతి ఒక్కరి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం వార్డులోని 20 కుటుంబాలు పానెం హనిమిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో అద్దంకి మున్సిపల్ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ, పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధకృష్ణమూర్తి, కౌన్సిలర్‌లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో ఏపీని విస్మరించారు

ఒంగోలు సిటీ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో ఆంధ్రరాష్ట్రాన్ని పూర్తిగా విస్మరించారని సీపీఐఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు జీవీ కొండారెడ్డి అన్నారు. ప్రత్యేక హోదా, విభజన చట్టం అమలు, పోలవరం, రాజధాని నిర్మాణం, మంజూరైన కేంద్ర సంస్థల పూర్తి, విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణాలపై కనీస ప్రస్తావన చేయలేదన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిలిపివేస్తామని చెప్పలేదన్నారు. ప్రకటించిన ఆక్వాహబ్‌లలో ఆంధ్రాకు కేటాయించలేదన్నారు. ప్రకాశం జిల్లాలో నిర్మితమవుతున్న నడికుడి-శ్రీకాళహస్తి రైల్వేలైను, ఇతర రైలు మార్గాల పూర్తికి నిధులు, కనిగిరి రిమ్స్, దొనకొండ పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి ప్రోత్సాహం ప్రకటించలేదన్నారు. రైతులు ఎదురుచూస్తున్న రుణమాఫీ ఊసే లేదన్నారు. ధరల పెరుగుదల నియంత్రణ, ఖాళీపోస్టుల భర్తీకి చర్యలు లేవన్నారు. బడ్జెట్‌లో 33 శాతం డబ్బు తెచ్చిన అప్పులపై వడ్డీ చెల్లింపులకు సరిపోతుందన్నారు.